

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

మంత్రి పొన్నంకు వినతి

కొత్తపల్లి, అక్టోబర్ 11: నగరంలోని మంకమ్మతోటలోని కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ డీఏ, ఈహెచ్ఎస్‌పై ఉద్యోగులు అసంతృప్తిగా ఉన్నారన్నారు. స్పందించిన మంత్రి.. ప్రభుత్వం ఉద్యోగులు వేరు కాదని, మీ వెంట ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీజీవో నాయకులు మడిపల్లి కాళీచరణ్, ఒంటెల రవీందర్‌రెడ్డి, రాగి శ్రీనివాస్, ముప్పిడి కిరణ్ కుమార్‌రెడ్డి, సర్దార్ హర్మీందర్‌సింగ్, పోలు కిషన్, రాజేశ్వరరావు, కోట రామస్వామి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రారంభం

నగరంలోని టీఎన్జీవో భవన్‌లో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రాడ్యుయేట్ విధిగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు.

విజయోస్తు

- నేడు విజయదశమి
- ముస్తాబైన ఆలయాలు
- దసరా ఉత్సవాలకు సిద్ధమైన ప్రజలు

గిద్దెపెరుమాళ్ల ఆలయంలో పూర్తయిన ఏర్పాట్లు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 11 : హిందూ సంప్రదాయంలో విజయదశమి విశిష్టమైన రోజు.. లోకాలను పాలించే జగన్మాత చేసిన రాక్షస సంహారానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకొనే పండుగ దసరా.. విజయాలను అందించే ఈ విజయదశమిని శనివారం ఘనంగా జరుపుకునేందుకు జిల్లావాసులు సిద్ధమయ్యారు. ఆలయాలన్నింటినీ సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పలుచోట్ల రామ్‌లీలా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా కాలనీలు, దుర్గామాత మండపాల వద్ద శమీ పూజలు, వాహన పూజలు నిర్వహించనున్నారు. అలాగే దసరా రోజు యంత్రం, వాహన, పనిముట్లను పూలతో అలంకరించి, పూజలు చేస్తారు. అందుకోసం ఆలయాల వద్ద వాహనాలతో బారులు తీరుతారు. ఆలయ అర్చకులతో పూజలు చేయించుని, తృణమో ఫణమో సమర్పిస్తారు.

ఏర్పాట్లు పూర్తి

జిల్లా వ్యాప్తంగా దసరాకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రముఖ ఆలయాలు ప్రత్యేక అలంకరణలతో శోభాయమానంగా మారాయి. నగరంలోని గిద్దెపెరుమాళ్ల ఆలయంతో పాటు, నగరంలోని మహాశక్తి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లతో పండుగ శోభను సంతరించుకున్నాయి. గిద్దెపెరుమాళ్ల ఆలయ ఈవో మారుతి ఆధ్వర్యంలో వాహన, షమి పూజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం షామియానాలు, పందిళ్లు సిద్ధం చేశారు. సాయంత్రం 8 గంటలకు మహిషాసుర సంహార కార్యక్రమం నిర్వహించనున్నారు.

రామ్‌లీలాకు సర్వం సిద్ధం

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 11: హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ స్కూల్ మైదానంలో జరిగే రాంలీలాతో పాటు మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలకు మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. రాంలీలా ఏర్పాట్లను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్ పర్యవేక్షించారు. పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దుర్గాభవానీ ఆలయంలో ..

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 11 : కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దసరా పండుగా సందర్భంగా శనివారం అమ్మవారు విజయలక్ష్మి అలంకరణలో గజ వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు, ఆలయంలో ఉదయం 8 గంటలకు నుంచి వాహన పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు వేద పండితుడు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శమీ పూజ, రావణ సంహారం కార్యక్రమాలు జరుగుతాయి, దుర్గేడ్ వేణుగోపాల స్వామి ఆలయం, చెర్లభూత్కూర్ చెన్నకేశవ ఆలయం, బొమ్మకల్‌లోని శివాజీ నగర్‌లోని అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నగునూర్‌లోని జెండా చౌరస్తా వద్ద శమీ, వాహనపూజలు నిర్వహిస్తున్నారు. తీగలగుట్టపల్లిలోని అమ్మ భవానీ ఆలయం, కోదండ రామాలయం, చామనపల్లి త్రిశక్తి ఆలయం, ఉమాహేశ్వర ఆలయంలో శమీ పూజలకు ఏర్పాట్లు చేశారు.

దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఉప్పరమల్యాలలో దుర్గామాత బోనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, అక్టోబర్ 11: దసరా పండుగను చొప్పదండి నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద శుక్రవారం బోనాల పండుగను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దీవెనతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజితాశ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు కర్ర బాపురెడ్డి, ముద్దం నగేశ్, రామిడి రాజిరెడ్డి,వొడ్నాల యజ్ఞేష్, తోట కరుణాకర్, మంత్రి లత తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

హనుమకొండ నివాసంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ దంపతులు

చిగురుమామిడి, అక్టోబర్ 11: హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ ఆకాంక్షించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని తన నివాసంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు కుటుంబ సభ్యులతో కలిసి సతీశ్‌కుమార్ దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

సోమేశ్వర ఆలయంలో చండీయాగం

వెలిచాల సోమేశ్వర ఆలయంలో చండీయాగంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు

రామడుగు, అక్టోబర్11 : మండలంలోని వెలిచాల సోమేశ్వర ఆలయంలో శుక్రవారం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్ రావు, సరోజన దంపతుల ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమేశ్వర ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండంలో అర్చకుడు సాయికిరణ్ వీర్ల అగ్ని ప్రతిష్ఠ చేశారు. దీనిలో భాగంగా దుర్గాదేవిని స్తుతిస్తూ పూజలు నిర్వహించారు. అనంతరం దంపతులతో మహాపూర్ణాహుతితో యాగం పరిపూర్ణం గావించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ, వెలిచాల గ్రామంతో పాటు లోక కల్యాణం కోసం ఆలయ అభివృద్ధి ప్రదాత వీర్ల ప్రభాకర్‌రావు, సరోజన దంపతులు చండీయాగం చేపట్టారన్నారు. ఎక్కడ చండీయాగం జరుగుతుందో అక్కడ దుర్భిక్షం ఉండదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, కవిత దంపతులు, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, పొన్నం ప్రకాశ్, పూదరి తిరుపతి, రేగూరి రవీందర్, దుర్గా మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

దళిత బంధు రెండో విడుత నిధులు విడుదల చేయాలి

జమ్మికుంట/హుజూరాబాద్ టౌన్, అక్టోబర్11: హుజూరాబాద్ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు దళిత బంధు రెండో విడుత నిధులు వెంటనే విడుదల చేయాలని, నిధుల విడుదలపై స్పష్టతనివ్వకుంటే ఆందోళన బాట పడతామని డీఎస్పీ(ధర్మ సమాజ్ పార్టీ)జిల్లా ఇన్‌చార్జి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు నరేశ్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్న డబ్బును ఎందుకు విడుదల చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దళిత బంధుపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. లబ్ధిదారులకు న్యాయం జరిగేంత వరకు డీఎస్పీ పోరాటాలు చేస్తూనే ఉంటుందని, త్వరలో మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. సమావేశంలో నాయకులు రాకేశ్, రవికిరణ్, సందీప్, సదానందం, రవితేజ, ప్రేమ్‌సాగర్, అభిలాష్, రవికుమార్, రాజు, శ్రీకాంత్, సురేశ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లింగమూర్తి కుటుంబానికి చాడ పరామర్శ

చిగురుమామిడి, అక్టోబర్ 11: మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ రాగం లింగమూర్తి ఇటీవల మృతిచెందగా, శుక్రవారం ఆయన కుటుంబాన్ని సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. లింగమూర్తి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులు రాకం అంజవ్వ, సంపత్, జమునను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబంలో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గ్రామంలోని దున్నపోతుల ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ, అందె చిన్నస్వామి, సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకొల రాజయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు తేరాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి, గ్రామ కార్యదర్శి అల్లేపు జంపయ్య, బొల్లమల్ల రాజయ్య, రాగుల మోహన్, మాదరి పోచయ్య తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టుకు కాంస్యం

కొత్తపల్లి, అక్టోబర్ 11 : రాష్ట్రస్థాయి సీనియర్ హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా బాలుర జట్టు క్రీడాకారులు అద్భుత ప్రతిభ చూపి కాంస్య పతకం సాధించారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని తొర్రూర్‌లో ఇటీవల నిర్వహించిన పోటీల్లో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుపొందారు. ఈ జట్టులో రామడుగు గ్రామం నుంచి 9 మంది క్రీడాకారులు పాల్గొని జట్టు ప్రతిభ కనబరచడంలో కీలకపాత్ర పోషించినట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ జట్టుకు కోచ్‌గా మూల వెంకటేశ్, మేనేజర్‌గా నమిలికొండ ప్రభాకర్ వ్యవహరించారు.

విద్యుత్ సంస్థలో ఉద్యోగుల బదిలీపై తొలగిన ప్రతిష్టంభన

క్యాడర్ల వారీగా జాబితాలు విడుదల • పోస్టింగ్ ఆర్డర్లు అందజేత

ముకరంపుర, అక్టోబర్ 11: విద్యుత్ సంస్థలో ఉద్యోగుల బదిలీపై నెలకొన్న ప్రతిష్టంభన తొలగింది. ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి జారీ చేసిన బదిలీ మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 7న బదిలీ అయిన ఉద్యోగులకు పోస్టింగ్ ఆర్డర్లు అందజేయాల్సి ఉంది. కానీ సీఎండీ ఆదేశాలతో సిద్ధంగా ఉన్న బదిలీ జాబితాలను అధికారులు విడుదల చేయకుండా తాత్కాలికంగా హోల్డింగ్‌లో ఉంచారు. దీంతో బదిలీల విషయమై ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఒక్కసారి గా బదిలీల ప్రక్రియ నిలిచిపోవడంతో పలు విమర్శలు వెలువెత్తాయి. ఈ నేపథ్యంలో బదిలీ జాబితాలను విడుదల చేస్తూ, బదిలీ అయిన ఉద్యోగులకు పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వాలని బదిలీ మార్గదర్శకాలను సవరిస్తూ, బదిలీ అయిన ఉద్యోగులకు శుక్రవారమే ఉత్తర్వులు జారీ చేయాలని సర్కిల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బదిలీ పోస్టింగ్లు అందుకున్న ఉద్యోగులంతా ఈనెల 15లోగా రిలీవ్ కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఆఘమేఘాలపై కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి హడావుడిగా క్యాడర్లవారీగా బదిలీ ఆయన ఉద్యోగుల జాబితాలను విడుదల చేసి, పోస్టింగ్ ఉత్తర్వులను అందించారు. డివిజన్ల వారీగా ఆయా డివిజన్ల డీఈలు పోస్టింగ్ ఆర్డర్లు అందజేశారు.

కరీంనగర్ సర్కిల్ పరిధిలో బదిలీ అయిన వారిలో ఏడీఈలు 12 మంది, ఏఈలు 46 మంది, సబ్ ఇంజనీర్లు 31మంది, ఫోర్ మెన్ గ్రేడ్-1నలుగురు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు 10 మంది, జేఏవోలు 18, జూనియర్ అసిస్టెంట్లు 16, సీనియర్ అసిస్టెంట్లు 23, రికార్డ్ అసిస్టెంట్లు నలుగురు, ఆఫీస్ సబార్డినేట్లు 12, వాచ్మెన్లు ఇద్దరు, ఎస్ డబ్ల్యూ జీ ముగ్గురు ఉన్నారు.

పద్మశాలీ వంశవృక్ష చిత్రపటం ఆవిష్కరణ

వంశ వృక్ష చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

విద్యానగర్, అక్టోబర్ 11: ఇంటిపేరుతో గోత్రనామం తెలుసుకునేలా రూపొందించిన పద్మశాలీ వంశ వృక్ష చిత్రపటాన్ని కరీంనగర్ పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు శుక్రవారం కరీంనగర్‌లోని 17వ డివిజన్‌లో గల శ్రీ వరసిద్ధి వినాయక మందిరంలో ఆవిష్కరించారు. పద్మశాలీ వంశ వృక్షం చిత్రపటాన్ని డివిజన్ పద్మశాలి కమిటీ ప్రధాన కార్యదర్శి అందే శ్యాంసుందర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గడ్డం శ్రీరాములు హాజరై మాట్లాడుతూ, పద్మశాలీ కులస్తులు ఏ ఆలయానికి వెళ్లిన గోత్రనామం తెలవకపోతే కేవలం భరద్వాజ గోత్రంగా చెప్పుకొంటారని, దీనికి స్వస్తి పలికి ఇంటి పేరుతో గోత్రనామం తెలియజేసేలా చిత్రపటాన్ని అందించిన అందే శ్యాంను అభినందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొండ రవీందర్, పద్మశాలీ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు వెల్దండి కనకయ్య, తేల చంద్రశేఖర్, గౌరవాధ్యక్షుడు గుండేటి రమేశ్, కోశాధికారి మంచికట్ల రామనాథం, ఉపాధ్యక్షులు సుంకే రామ్ నారాయణ, దూస శ్రీనివాస్, సలహాదారులు బాలింగుల నాగేశ్వర్, తుమ్మ ఆనందం, సభ్యులు భాస్కర్, వెలగొండ నరసింహమూర్తి, గౌడ దామోదర్, చిలుకమూరి శంకర్, పేర్ల మనోహర్, గుండ్లపల్లి రామకృష్ణ, దుస మురళి తదితరులు పాల్గొన్నారు.

మద్యపానంతో కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం

విద్యానగర్, అక్టోబర్ 11: మద్యపానంతో కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతున్నదని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని అశోక్ నగర్‌లో ప్రకృతి ఐ ఆర్ సీ ఏ డీ- అడిక్షన్, రిహాబిలిటేషన్ సెంటర్‌లో 'మానసిక ఆరోగ్యంపై ఆల్కహాల్ ప్రభావం' అంశంపై ఇంటరాక్టీవ్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, దృఢమైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటే అన్ని దురలవాట్ల నుంచి విముక్తి పొందే అవకాశం ఉంటుందన్నారు. మద్యపానం మానివేసి కుటుంబం, సమాజ క్షేమం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆ సెంటర్‌లో ఉన్న వ్యక్తుల సమస్యలను అడిగి తెలుసుకొని బతుకుపై భరోసా కల్పించారు. కార్యక్రమంలో కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ రిసోర్స్ పర్సన్ గాలిపల్లి నాగేశ్వర్, కల్పన, మానిక, శోభ, శ్రీనివాస్, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రోత్సవాలు

మహిషాసుర సంహారాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 11 : జిల్లా కేంద్రంలోని మహాశక్తి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం మహార్నవమి మహిషాసురమర్దిని దేవి(సిద్ధిధాత్రి) అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు మహిషాసురమర్ధిని దేవి పూజ, వేదపండితులు రుద్ర సహిత చండీహోమం నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన మహిషాసుర సంహారం ఆకట్టుకున్నది. కాగా, మహాశక్తి ఆలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు.

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 11: నగునూర్ గ్రామంలోని దుర్గాభవానీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు అన్నపూర్ణ అలంకరణలో ఆదిసింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి, వేదపండితుడు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

బస్టాండ్‌లో చోరీ

రాంనగర్ అక్టోబర్ 11: నగరంలోని బస్టాండ్ కేంద్రంలో హైదరాబాద్ వెళ్తున్న మహిళ బ్యాగులోంచి గుర్తు తెలియని దుండగుడు ఆరు తులాల బంగారం, 3 వేల నగదు అపరించుకుపోయాడు. పోలీసుల కథనం మేరకు.. ధర్మారంకు చెందిన వేల్పుల మమత హైదరాబాద్ వెళ్లేందుకు కరీంనగర్ వరకు ఆటోలో వచ్చి బస్టాండ్‌కు చేరుకుంది. బస్సు ఎక్కిన తర్వాత చూసేసరికి బ్యాగు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి, పరిశీలించగా బ్యాగు లోపల ఉన్న ఆరు తులాల బంగారు ఆభరణాలు, 3వేల నగదు కనిపించలేదు. వెంటనే బస్టాండ్ సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చి, చుట్టుపక్కల వెతకగా ఆచూకీలభ్యం కాలేదు. వెంటనే వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 11: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రోడ్డు దాటుతున్న యువతిని కారు ఢీకొనగా తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. సైదాపూర్ మండలం రాములపల్లి గ్రామానికి చెందిన వర్షిత్ రెడ్డి, నందిని శుక్రవారం వ్యక్తిగత పని మీద హుజూరాబాద్‌కు వచ్చారు. బస్టాండ్ ఎదురుగా ఇద్దరూ రోడ్డు దాటుతుండగా, కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు వస్తున్న గుర్తుతెలియని కారు ఢీకొనడంతో నందినీకి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకొని, ఆమెను హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకువెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

రామడుగు, అక్టోబర్11 : మండలంలోని అన్ని గ్రామాల్లో 2024-25 సంవత్సరానికి గానూ పశువుల్లో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ ఐదో విడుత కార్యక్రమం ఈ నెల 15 నుంచి నవంబర్ 14 వరకు కొనసాగుతుందని మండల పశు వైద్యాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. గ్రామాల్లో ఆవులు, ఎడ్లు, లేగలు, బర్రెలు, దూడలకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశుపోషకులు టీకాలను తప్పకుండా వేయించాలన్నారు. గ్రామాల వారీగా షెడ్యూల్ విడుదల చేశామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఆర్టీసీ డ్రైవర్‌కు బస్సులో ఫిట్స్

- త్రుటిలో తప్పిన ప్రమాదం

ఫిట్స్ వచ్చిన డ్రైవర్ నరేశ్‌ను దవాఖానకు తరలిస్తున్న పోలీసు

తెలంగాణ చౌక్, అక్టోబర్ 11 : కరీంనగర్ బస్టాండ్ నుంచి శుక్రవారం ప్రయాణికులతో సిరిసిల్ల వెళ్తున్న నాన్ స్టాప్ అద్దె బస్సు నగరంలోని తెలంగాణ చౌక్ వద్దకు చేరుకోగానే, డ్రైవర్ నరేశ్‌కు ఒకసారిగా ఫిట్స్ వచ్చాయి. దీంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. సమయానికి అదే బస్‌లో ఉన్న సిరిసిల్ల డిపో చెందిన డ్రైవర్ నరసయ్య సమయస్ఫూర్తితో వ్యవహరించి, బస్సును డ్రైవర్ నుంచి తీసుకొని పక్కకు నిలిపివేశాడు. తెలంగాణచౌక్‌లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు డ్రైవర్‌ను ఆటోలో ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. బస్‌ను ఆర్టీసీ బస్టాండ్‌కు తరలించారు. ప్రయాణికుల కోసం సిరిసిల్ల డిపోకు చెందిన మరో బస్సును అధికారులు ఏర్పాటు చేశారు. ఎలాంటి ప్రమాదం జరుగక పోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

మోడల్‌స్కూల్ విద్యార్థులకు శిక్షణ

రామడుగు, అక్టోబర్11 : రామడుగు మోడల్‌స్కూల్ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉపాధిని అందించే ఒకేషనల్ సబ్జెక్టులో భాగంగా మండల కేంద్రంలోని రిటైల్‌స్టోర్‌లో దసరా సెలవుల్లో ఇంటర్న్‌షిప్‌లో భాగంగా పదిరోజుల ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. విద్యార్థులు రిటైల్‌స్టోర్‌లో క్యాషియర్, సేల్స్ ఎగ్జిక్యూటీవ్‌పై అవగాహన కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇక్కడ రిటైల్ ఉపాధ్యాయిని సంధ్య ఉన్నారు.

గూడ్స్ వ్యాన్ అసోసియేషన్ కార్యవర్గం

గంగాధర, అక్టోబర్ 11: గంగాధర, రామడుగు, కొడిమ్యాల, బోయినపల్లి మండలాల గూడ్స్ వ్యాన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండలంలోని మధురానగర్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేరెళ్ల కిషన్, ప్రధాన కార్యదర్శిగా గుంటుకు రవీందర్, కోశాధికారిగా తూడి అంజయ్య, జాయింట్ సెక్రటరీలుగా పొన్నం శేఖర్, బత్తిని శ్రీనివాస్, సభ్యులుగా కడారి సంపత్, షేక్ కాసీం, పల్నాటి శంకర్, రేగుల మల్లేశం, సింగసాని రాజేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ సభ్యులు సన్మానించి అభినందించారు.

ఎమ్మెల్యేను సత్కరించిన బ్యాంకు అధికారులు



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సన్మాస్తున్న బ్యాంక్ అధికారులు

హుజూరాబాద్ టౌన